రాగం: నీలాంబరి

తాళం: ఖండ చాపు

అలరజంచలమైన ఆత్మలందుండనీ
అలవాటు సేసె నీఉయ్యాల
పలుమారు నుచ్ఛ్వాస పవనమందుండనీ
భావంబు దెలిపె నీఉయ్యాల

.కమలాసనాదులకు గన్నులకు పండుగై
గణుతింప నరుదాయె ఉయ్యాల
కమనీయమూర్తి వేంకటశైలపతి నీకు
కడువేడుకై వుండె ఉయ్యాల